
ఆంధ్రజ్యోతి
ఉష్ణోగ్రతలు గరిష్ఠం : 38.0 । కనిష్ఠం : 27.0

ANDHRAJYOTHY
5

నాగర్‌కర్నూల్
జిల్లా వార్తలు
సోమవారం 12 మే 2025

వాగు ఎక్కని వంతెనలు

- వానాకాలం సమీపిస్తున్న కొద్ది బాధిత గ్రామాల ప్రజల్లో ఆందోళన
- ఎన్నికల నినాదంగా మారిన బ్రిడ్జిల నిర్మాణం


ఎక్స్‌కవేటర్ సాయంతో దుందుభి వాగును దాటుతున్న గ్రామస్థులు(ఫైల్)

7

అరుణ హారం

నాగర్‌కర్నూల్ జిల్లా ఉప్పునుంతల మండలం ఈర్వట్‌పల్లి సమీపంలో శ్రీశైలం-హైద్రాబాద్ 765 జాతీయ రహదారిపై వెళ్లే ప్రయాణికులను గుల్‌మొహర్ పూలు ఆకట్టుకుంటున్నాయి. ఆ చెట్లకు ఎర్రగా పూసిన పూలు పూలవనాన్ని తలపిస్తున్నాయి. గతంలో నాటిన మొక్కలు ఏపుగా పెరిగి పచ్చదనాన్ని పంచడంతో పాటు ఎర్రని పూలు పూశాయి. ఈ పూలు చూసిన ప్రయాణికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

- అచ్చంపేట, ఆంధ్రజ్యోతి



మూన్నాళ్ల ముచ్చటగా సోమశిల సఫారీ టూర్

- పర్యాటకులకు అందుబాటులోకి రాని ఎకో పార్కు
- వెనక్కి తిరిగి వెళ్లిన సఫారీ వాహనం

6

మేమున్నామని.. మీకేం కాదని..


మహబూబ్‌నగర్ జనరల్ ఆస్పత్రి


మహబూబ్‌నగర్‌లోని జనరల్ ఆస్పత్రి ఐసీయూలో వృద్ధుడికి వైద్య సేవలు అందిస్తున్న నర్సులు (ఫైల్)


- రోగులను కంటికి రెప్పలా కాపాడుతున్న నర్సులు
- అనారోగ్యంతో ఆసుపత్రికి వస్తే స్వస్థత చేకూరే వరకు సేవలు
- నేడు ప్రపంచ నర్సుల దినోత్సవం

అనారోగ్యంతో ఆస్పత్రికి వచ్చిన వారిని ఆరోగ్యవంతున్ని చేసి ఇంటికి పంపిస్తారు.. 24 గంటలు కంటికి రెప్పలా కాపాడుతూ, కన్నవారి ప్రేమను సైతం మరిపిస్తారు.. ఏ స్వార్థం లేకుండా నిస్వార్థంగా సేవలందిస్తారు.. మేమున్నామని, మీకేం కాదని ధైర్యాన్ని ఇస్తారు.. ఏమీ ఆశించని వారు ఎవరైనా ఉన్నారంటే వారు నర్సులే. ఆస్పత్రిలో చేర్పించిన తర్వాత బంధువులు, కుటుంబ సభ్యులు కూడా దగ్గరకు రాని పరిస్థితి ఉన్నా.. ప్రాణాలను ఫణంగా పెట్టి సేవలందిస్తున్నారు. అందుకే మానవ సేవయే మాధవ సేవ అని వారి సేవలను కొనియాడతారు. ఆ సేవలను గుర్తు చేసుకుంటూ ఏటా మే 12న ప్రపంచ నర్సుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. నర్సుల దినోత్సవంపై 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం..

- మహబూబ్‌నగర్(వైద్యవిభాగం)

మహబూబ్‌నగర్(వైద్యవిభాగం), మే 11 (ఆంధ్రజ్యోతి): ఆస్పత్రికి వచ్చిన రోగులకు నర్సులు సేవలు అందించడంతో పాటు వారు కోలుకునేలా ధైర్యం చెబుతున్నారు. ఒక రోగి ఆసుపత్రికి వచ్చిన వెంటనే ఆప్యాయంగా పలుకరించి, మంచంపై పడుకోబెడుతారు. రౌండ్స్‌కు వచ్చిన డాక్టర్‌కు వారిని చూపించి మందులు రాయిస్తారు. డాక్టర్ రాసిన ట్రీట్‌మెంట్‌ను మూడు పూటలా ఇస్తారు. క్రమం తప్పకుండా మందులు వేయించి, రాత్రింబవళ్లు నిద్రకూడా పోకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటారు. రోగి వెంట వచ్చిన చుట్టాలు, బంధువులు కూడా ముట్టుకోలేని వారి శరీరాన్ని ముట్టుకొని సేవలు చేస్తారు. క్షేత్ర స్థాయిలో ఉండే నర్సులు సైతం ఎండనక, వాననక రోగుల వద్దకు తిరిగి, మందులు వేయిస్తున్నారు. పండుగలు, పబ్బాలు, ఇళ్లలో విందులు ఏ కార్యక్రమాలు ఉన్నా వాటిని రద్దు చేసుకుంటారు. కానీ రోగికి అందించే సేవలను మాత్రం వాయిదా వేయరు. తీరిక లేకుండా పని చేస్తుండటంతో ఒత్తిడికి గురై మానసికంగా బాధ పడుతున్నారు. సంసారం, పిల్లలను వదిలి నైట్ డ్యూటీలు కూడా చేస్తున్నారు.

కంటికి కునుకు లేకుండా వార్డుల్లో రోగులకు సేవలందిస్తున్నారు. రోగికి వైద్య సేవలు అందించడంలో డాక్టర్‌ది 20 శాతం అయితే నర్సులది 80 శాతం ఉంటుంది. ఏనాడు కూడా రోగి పట్ల కోపాన్ని గానీ, అసహనాన్ని గానీ చూపకుండా నిస్వార్థంగా సేవలు అందిస్తున్నారు.



క్షేత్ర స్థాయిలో స్టాఫ్ నర్సులు.. ఏఎన్ఎంలు..

ఆసుపత్రుల్లో నర్సుల సేవలు ఒక భాగం అయితే క్షేత్రస్థాయిలో స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎంల సేవలు మరో భాగంగా చెప్పవచ్చు. వారు ఉదయం 7 గంటలకు ఇంటి నుంచి బయలుదేరి వారికి కేటాయించిన గ్రామాల్లో తిరుగుతూ వైద్యసేవలు అందిస్తున్నారు. ఇంటింటికి తిరిగి రోగుల సర్వే చేస్తున్నారు. టీబీ, బీపీ, షుగర్ వంటి రోగులకు ఇంటి వద్దకే మం దులు తెచ్చి ఇస్తున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో రాత్రి, పగలు డ్యూటీలు చేస్తున్నారు. ప్రత్యేకంగా డాక్టర్ లేకపోయినా కాన్పులు చేస్తున్నారు. పురిటినొప్పులతో వచ్చిన వారికి ధైర్యం చెబుతూ పండంటి బిడ్డను సురక్షితంగా వారి చేతిలో పెడుతున్నారు. తల్లి, బిడ్డ ఆరోగ్యమే ధ్యేయంగా, రోగుల సేవలే లక్ష్యంగా పని చేస్తున్నారు.

వేతనం ఆశించకుండా...

జిల్లా కేంద్రంలోని క్రిష్టియన్‌పల్లికి చెందిన షౌరెడ్డి, అన్నమేరి దంపతుల సంతానమైన సింధూజ బీఎస్సీ నర్సింగ్ పూర్తిచేసింది. రోగులకు సేవ చేయాలనే సంకల్పంతో వేతనం తీసుకోకుండా గతంలో ఏడాది పాటు జనరల్ ఆసుపత్రిలో వైద్య సేవలు అందించింది. ముందుగా 6 నెలలు చేద్దామని వచ్చింది. కానీ తాను చేసే సేవలో సంతృప్తి ఉందని భావించి అలాగే కొనసాగించింది. ఆమె సేవలను కలెక్టర్

(మిగతా 6లో..)

అమ్మకు వందనం..

- తల్లితో మదర్స్ డే సంబురాలు చేసుకున్న కలెక్టర్ బదావత్ సంతోష్


మదర్స్‌డే సందర్భంగా కుటుంబ సభ్యులతో కలెక్టర్ బదావత్ సంతోష్

నాగర్‌కర్నూల్, మే 11 (ఆంధ్రజ్యోతి): మదర్స్‌డేను పురస్కరించుకొని నాగర్‌కర్నూల్ కలెక్టర్ బదావత్ సంతోష్ ఆదివారం తన మాతృమూర్తితో గడిపారు. ఈ నెల 18న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటన నేపథ్యంలో బిజీబిజీగా గడుపుతున్న ఆయన మాతృమూర్తి కోసం సమయాన్ని కేటాయించారు. గిరిజన కుటుంబంలో పుట్టి పెరిగి తల్లి దండ్రుల ప్రోత్సాహంతో అత్యున్నత శిఖరాలకు చేరుకున్నామని అనేక సందర్భాల్లో పేర్కొన్న ఆయన మాతృమూర్తి శాంత కుటుంబ అభ్యున్నతి కోసం చేసిన సేవలు మరిచిపోలేమని అన్నారు.


అమ్రాబాద్ మండలం మాచారంలో ఇందిర సౌర గిరి జల వికాస పథకం పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ బదావత్ సంతోష్

సీఎం రేవంత్‌రెడ్డి పర్యటనకు ముమ్మర ఏర్పాట్లు

- ఇందిర సౌర గిరి జల వికాస పథకం పైలట్ ప్రాజెక్టు గ్రామంగా మాచారం
- పోడు భూముల్లో బోర్వెల్ డ్రిల్లింగ్ పనులను పరిశీలించిన కలెక్టర్, ఐటీడీఏ పీవో

అమ్రాబాద్, మే 11 (ఆంధ్రజ్యోతి): నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మాచారం గ్రామాన్ని ఇందిర సౌరగిరి జల వికాసం పథకానికి పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ నెల 18న ఇందిర సౌరగిరి జల వికాసం పథకాన్ని ప్రారంభించడానికి మాచారం వస్తున్న సందర్భంగా ఆదివారం నాగర్‌కర్నూల్ కలెక్టర్ బదావత్ సంతోష్, వివిధ శాఖల అధికారులతో కలిసి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈపథకం అమలులో భాగంగా ఆర్‌వోఎఫ్ఆర్ పట్టాలు ఉన్న భూముల్లో బోరుబావులు తవ్విస్తున్నారు. ఉన్న బోరుబావులకు వెంటనే సౌర విద్యుత్ ద్వారా విద్యుత్ కనెక్షన్ ఇచ్చి ఈ భూముల్లో పండ్ల తోటలు సాగు చేయించనున్నారు. ప్రస్తుతం మాచారంలో పండ్ల మొక్కలను నాటడానికి నేలను సిద్ధం చేస్తున్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవసహాయం, మన్ననూర్ ఐటీడీఏ పీవో రోహిత్ గోపిడి, డీటీడీవో ఫిరంగి, గ్రౌండ్ వాటర్ ఏడీ దివ్యజ్యోతి, డీపీవో మోహన్‌రావు, జిల్లా ఉద్యానవన అధికారులు వెంకటేశం, జగన్, అచ్చంపేట ఆర్డీవో మాధవి, డీఎస్పీ శ్రీనివాసులు, ఆర్అండ్‌బీ డీఈ జలంధర్, అమ్రాబాద్ తహసీల్దార్ శైలేంద్రకుమార్, ఎంపీడీవో జగదీశ్వర్ ఉన్నారు.

హిందూ ధర్మస్థాపనకు కృషి చేయాలి

- ప్రత్యేక పూజలు చేసిన చినజీయర్ స్వామి
- కొండపల్లిలో భక్తిశ్రద్ధలతో విగ్రహాల ప్రతిష్ఠ
- అధిక సంఖ్యలో హాజరైన భక్తులు

7

ఎప్‌సెట్‌లో వాగ్దేవి విజయభేరి


విద్యార్థులను అభినందిస్తున్న కరస్పాండెంట్ విజేత వెంకట్‌రెడ్డి, తదితరులు

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, మే 11 (ఆంధ్రజ్యోతి) : ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల ప్రవేశ పరీక్షకు నిర్వహించిన ఎప్‌సెట్ ఫలితాల్లో మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని వాగ్దేవి జూనియర్ కళాశాల విద్యార్థులు విజయభేరి మోగించారు. ఆదివారం విడుదలైన ఫలితాల్లో కళాశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించి సత్తా చాటారు. సాయి దీపిక 741 ర్యాంకు సాధించగా, జువేరియా 1279, రబ్బా 2191, శ్రీహరి 5223, నూరిన్ 5486, రాజేశ్వరి 5627, ప్రియాంక 7052, వైష్ణవి 7162, సీమ 8353, నవనీత్ కుమార్ గౌడ్ 8391, పవన్ కల్యాణ్ 8613, అనుష్క 8638, అబేదా 8684, మౌనిక 8730, జ్ఞానేష్వర్ 9468, యమున 9573 సాధించారు. వీరితో పాటు 22 మంది 15 వేల లోపు ర్యాంకులు, 29 మంది 20 వేల లోపు ర్యాంకులు సాధించారు.

ఈ సందర్భంగా విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ విజేత వెంకట్‌రెడ్డి అభినందించారు. ప్రిన్సిపాల్ గీతాదేవి, ఐఐటీ నీట్ ఇన్‌చార్జి పావనిరెడ్డి, ఎంసెట్ ఇన్‌చార్జి షాకీర్, యాజమాన్య సభ్యులు రాఘవేంద్ర రావు, కోట్ల శివకుమార్, నాగేందర్ పాల్గొన్నారు.

రిషి జయకేతనం

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, మే 11 (ఆంధ్రజ్యోతి) : ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల ప్రవేశ పరీక్షకు నిర్వహించిన ఎప్సెట్ ఫలితాల్లో మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని రిషి జూనియర్ కళాశాల విద్యార్థులు జయకేతనం ఎగురవేశారు. ఆదివారం విడుదలైన ఫలితాల్లో అగ్రికల్చరల్ విభాగంలో స్వర్ణకుమారి 73వ ర్యాంకు సాధించగా, హఫ్స ఫాతిమా 604, జ్యోతిక 634, సిరి 859, అలాగే 25 మంది విద్యార్థులు 5వేల లోపు ర్యాంకులు సాధించారు. ఇంజనీరింగ్ విభాగంలో ప్రణయ్‌కుమార్‌రెడ్డి 1521 ర్యాంకు సాధించగా, అహ్మద్ ఇస్రార్ మునావర్ 1726, అదే విధంగా 37 మంది 10వేల లోపు ర్యాంకులు సాధించి సత్తా చాటారు. అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను కళాశాల ఛైర్మన్ చంద్రకళావెంకట్, అకాడమిక్ చీఫ్ అడ్వైజర్ వెంకటయ్య అభినందించారు. కార్యక్రమంలో డీన్ లక్ష్మారెడ్డి, అకాడమిక్ డీన్ భూపాల్‌రెడ్డి, ప్రిన్సిపాల్ ప్రసన్న కుమారి, రాఘవేంద్రరావు పాల్గొన్నారు.


విద్యార్థులను అభినందిస్తున్న రిషి కళాశాల ముఖ్య సలహాదారు వెంకటయ్య, తదితరులు

డాక్టర్ కావాలన్నదే లక్ష్యం



డాక్టర్ కావాలనే లక్ష్యంతో ఇష్టపడి చదివా. నీట్ కూడా రాశా. ఎప్సెట్ అగ్రికల్చర్‌లో రాష్ట్ర సాయిలో 73వ ర్యాంకు రావడం సంతోషంగా ఉంది. ఈ ర్యాంకు సాధించడానికి కళాశాల యాజమాన్యం, అధ్యాపకుల సూచనలు సలహాలు, తల్లిదండ్రులు ప్రోత్సాహం ఉంది.

- స్వర్ణకుమారి

సాఫ్ట్‌వేర్ కాలన్నదే లక్ష్యం



సాఫ్ట్‌వేర్ ఇంజనీయర్ కావాలనే లక్ష్యంతో కష్టపడి చదివాను. ఎప్సెట్ ఇంజనీరింగ్‌లో 1521 ర్యాంకు సాధించాను. జేఈఈ మెయిన్‌లో మంచి పర్సంటైల్ సాధించాను. మాజయాన్యం, అధ్యాపకుల కృషి, తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎంతో ఉంది.

- ప్రణయ్ కుమార్‌రెడ్డి


భావన(ర్యాంక్ 371)


భీమేశ్వరి(ర్యాంక్ 616)


శివశంకర్ (ర్యాంక్ 1251)

ప్రతిభ సంచలన విజయం

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, మే 11 (ఆంధ్రజ్యోతి) : నేడు ప్రకటించిన తెలంగాణ ఎప్సెట్ ఇంజనీరింగ్, ఫార్మసీ-2025 పరీక్ష ఫలితాల్లో ప్రతిభ జూనియర్ కళాశాల విద్యార్థుల సంచలన విజయం నమోదు చేశారు. ఇంజనీరింగ్ విభాగంలో జీఎల్ఎస్ఎస్ వాత్సల్య 531వ ర్యాంకు, జతిన్ 603, శివశంకర్ గౌడ్ 1251, భానుప్రదీప్ 1561, శ్రీవత్స 2253, అభిరాం 2459, మల్లేష్ 2560, పల్లవి 2868, హర్షన్ 2767, ఎండీ సమీర్ 2972, భవాని 3018, సాయిజశ్వంత్‌రెడ్డి 3043, సాకేత్ కుమార్‌రెడ్డి 3213, కాపు నందిని 3440, గోవిందు తేజశ్రీ 3454, సాయిమనీష్ 4123, వైష్ణవి 4251, సాత్విక 4568, చైతన్య అర్జున్ 4645, అంజనీచరస్య రాఘవ్ 4800 ర్యాంకులు సాధించారు. అగ్రికల్చర్ అండ్ ఫార్మసిలో భావన 371, భీమేశ్వరి 616, ఉమ్మెమసారియ 680, శ్రుతి 834, సుప్రియ 922, పావని 1054, శ్రీచందన 1170, సుప్రజ 1186, ప్రణవ సాయి 1331, పావని 1054, శ్రీచందన 1170, సుప్రజ 1186, ప్రణవసాయి 1331, సిద్ధికనొషిన్ 1443, మసూర రహిల 1522, శ్రావణి 1565, స్ఫూర్తి 1721, సౌందర్య 1863, అక్షర 2493, మౌనిక 3094, శ్రావణి 3849, సౌమ్య 3849 ర్యాంకులను సాధించారు. ఇంజనీరింగ్‌లో 52 మంది 10వేల లోపు ర్యాంకులు సాధించగా, 38 మంది అగ్రికల్చర్‌లో 5వేల లోపు ర్యాంకులు సాధించినట్లు కళాశాల యాజమాన్యం తెలిపింది. విద్యార్థులను కళాశాల గౌరవ సలహాదారులు మంజులా దేవి, లక్ష్మారెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, రఘువర్ధన్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ వెంకటరామయ్య, అధ్యాపకులు అభినందించారు.

మేమున్నామని.. మీకేం కాదని..

(5వ పేజీ తరువాయి)

గుర్తించి అదే ఆసుపత్రిలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగం ఇప్పించారు. ప్రస్తుతం అదే ఆసుపత్రిలో ప్రసూతి ఆపరేషన్ థియేటర్‌లో పనిచేస్తోంది. రోగులకు సేవ చేయడంలో ఎవరికి లేని అవకాశం దేవుడు తన కిచ్చాడని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది.

బిహార్ మహిళలకు అన్ని సపర్యలు చేశాను



2011 నుంచి నేను నర్సుగా పనిచేస్తున్నాను. 2019లో జనరల్ ఆసుపత్రిలోని కాన్పుల వార్డులో పని చేస్తుండగా బిహార్‌కు చెందిన ఓ మహిళ కాన్పు కోసం వచ్చింది. ఆమె వెంట భర్త తప్పా ఎవ్వరు లేరు. భాష రాదు.. బంధువులు లేరు. కనీసం వేసుకోవడానికి బట్టలు కూడా లేవు. అలాంటి పరిస్థితిలో నేను వారికి అండగా ఉన్నాను. మూడు పూటల భోజనం పెట్టించి, బట్టలు కూడా ఇప్పించాను. ఆసుపత్రిలో ఉన్నన్ని రోజులు నేనే స్వయంగా అన్ని సపర్యలు చేశాను. డిశ్చార్జ్ అయ్యి వెళ్లే క్రమంలో వారు నాపై చూపించిన ప్రేమను నా జీవితంలో మరచిపోలేను. ఎంతోమంది గుర్తుతెలియని రోగులు వార్డుల్లో ఉంటారు. వారి బాగోగులు కూడా చూస్తుంటాను. వారికి అవసరమైనవన్ని ఇప్పిస్తాను. తల్లిదండ్రులను వార్డుల్లో వదిలివెళ్లేవారు చాలామంది ఉన్నారు. అలాంటి వారికి అన్నీ తామై చూస్తాం. అయితే నర్సులు కస్సుబుస్సుమంటారని బయట చాలా మంది అనుకుంటారు. కానీ అది వాస్తవం కాదు. ఒక్క రోగి వెంట పదుల సంఖ్యలో అటెండర్లు వచ్చి విసిగిస్తారు. అయినా ఓపికతో సమాధానం చెబుతాం.

- నీలిమా, సీనియర్ నర్సింగ్ ఆఫీసర్

వైద్య వృత్తిలో ఉండాలనే లక్ష్యంతో



నాకు వైద్యవృత్తిలో ఉండాలని చాలా కోరిక ఉండేది. మా అమ్మకు గర్భసంచి ఆపరేషన్ జరిగినపుడు నేనే ఆస్పత్రిలో ఉన్నాను. అక్కడ వైద్యుల ట్రీట్‌మెంట్, నర్సుల సేవలు నన్ను ప్రభావితం చేశాయి. వాళ్లను చూసి చాలా ఉద్వేగానికి లోనయ్యాను. ఎలాగైనా వైద్యవృత్తిలో చేరాలనే లక్ష్యంతో చదువుకున్నాను. మొదట ఎంబీబీఎస్ సీటు వచ్చింది. కానీ ఆర్థిక స్తోమత లేకపోవడంతో నర్సింగ్‌పై దృష్టి పెట్టాను. 2024లో పరీక్ష రాసి నర్సింగ్ ఉద్యోగాన్ని సంపాదించాను. నర్సింగ్ ద్వారా రోగులకు సేవచేసే భాగ్యం కలిగింది. రోగుల పట్ల జాలి చూపించడం కాదు.. సేవ చేయాలని ముందుకు వెళుతున్నాను. నా జీవితం మొత్తం రోగుల సేవకే అంకితం చేస్తాను.

- శ్రీలేఖ, జూనియర్ నర్సు

అనారోగ్యంతో ఉన్నవారికి సేవ చేయాలి

నాకు చిన్నప్పటి నుంచే ఎవరైనా ఆపదలో ఉంటే చూసి తట్టుకునే శక్తి లేదు. ముఖ్యంగా అనారోగ్యంతో ఉన్నవారిని చూస్తే వారికి ఏదైనా చేయాలనే తపన ఉంటుంది. అందుకే నేను నర్సింగ్‌ను ఎంచుకున్నా.



ఎంఎస్సీ వరకు చదువుకొని పరీక్ష రాసి 2024లో నర్సింగ్ ఉద్యోగం సంపాదించాను. డిశ్చార్జ్ అయ్యి వెళ్లేటప్పుడు వారు మనపై చూపే ఆప్యాయతను చూసి ఆనందం కలుగుతుంది. అందులో ఉన్న సంతోషం ఎక్కడా కనిపించదు.

- మల్లేష్, మేల్ నర్సు

రక్తం చేతులతో ఆసుపత్రికి తీసుకొచ్చాను..



నేను 1995లో నర్సుగా ఉద్యోగంలో చేరాను. అప్పటి నుంచి ఇప్పటి వరకు 30 ఏళ్లుగా సేవలు అందిస్తూనే ఉన్నాను. అయితే ఏడేళ్ల క్రితం కోయిలకొండ మండలం కోత్లాబాద్ పీహెచ్‌సీలో పనిచేస్తున్న కాలంలో రామన్న పల్లి గ్రామానికి చెందిన ఓ నిండు గర్భిణీ పురిటి నొప్పులతో తెల్లవారుజామున 4 గంటలకు ఆసుపత్రికి వచ్చింది. డాక్టర్ లేకపోయినా నేను కాన్పు చేశాను. కానీ ఆమెకు తీవ్ర రక్తస్రావం అయ్యింది. అంబులెన్సు కూడా సకాలంలో రాలేదు. దీంతో నేనే స్వయంగా ఆమెను వెంటపెట్టుకొని బిడ్డను ఒళ్లో పెట్టుకొని జిల్లా ఆసుపత్రికి తీసుకొచ్చాను. తీవ్ర రక్తస్రావం అయ్యి ఆమె స్పృహ కోల్పోతున్నప్పటికీ ధైర్యం చెబుతూ సెలేన్ ఎక్కిస్తూ ఆసుపత్రికి తీసుకొచ్చాను. ఆ పరిస్థితుల్లో నా శరీరం, చీర మొత్తం ఆమె రక్తంతో తడిసిపోయింది. మధ్య మధ్యలో డాక్టర్‌తో ఫోన్‌లో ట్రీట్‌మెంట్ అడుగుతూ వచ్చాను. మొత్తానికి తల్లి, బిడ్డ ప్రాణాలు కాపాడాను. నా జీవితంలో నేను మరచిపోలేని సంఘటన. ఎడ్ల బండిపై, చేన్ల దగ్గర కూడా కాన్పులు చేశాను. 30 ఏళ్ల సర్వీసులో 80 నుంచి 90 వరకు కాన్పులు చేశాను.

- మాణిక్యమ్మ, సీనియర్ నర్సింగ్ ఆఫీసర్


విద్యార్థులను అభినందిస్తున్న అధ్యాపకులు, కుటుంబ సభ్యులు

ఎప్‌సెట్ ఫలితాల్లో రాణించిన రావూస్


వనపర్తి విద్యావిభాగం, మే 11 (ఆంధ్రజ్యోతి) : ఎప్‌సెట్ ఇంజినీరింగ్, అగ్రికల్చర్ ఫార్మసీ విభాగం ఫలితాలు ఆదివారం విడుదలయ్యాయి. ఈ ఫలితాల్లో వనపర్తి జిల్లా కేంద్రంలోని రావూస్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. ఇంజినీరింగ్ విభాగంలో గాయత్రి 5,760 రాష్ట్ర ర్యాంకు సాధించింది. అగ్రికల్చర్ విభాగంలో వెంకటేష్ 4,416, కార్తీక్ 16,643, శ్రీను 17,599 ర్యాంకులతో సత్తా చాటారు. అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ రాంకుమార్, మేనేజ్మెంట్ సభ్యులు శ్రీనివాస్, కె.శ్రీనివాసులు, అమరేందర్ రెడ్డి, రమేష్ రెడ్డి, అధ్యాపకులు, కుటుంబ సభ్యులు అభినందించారు.

కాలువలో పడి మతిస్థిమితం లేని మహిళ మృతి

మక్తల్ రూరల్, మే 11 (ఆంధ్రజ్యోతి): మతిస్థిమితం లేని మహిళ కాలువలో పడి మృతి చెందిన ఘటన నారాయణపేట జిల్లా మక్తల్ మండలంలోని దాసర్‌దొడ్డి గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. పెద్దొళ్ల లక్ష్మమ్మ (58) మతిస్థిమితం లేక అప్పుడప్పుడు ఇంట్లోంచి వెళ్లి కొన్ని రోజులకు తిరిగి వచ్చేదని కుమారుడు రామ తెలిపారు. రెండు రోజుల కిందట ఇంటి నుంచి తిరిగి వెళ్లి కనిపించకపోవడంతో ఆదివారం వాట్సాప్ గ్రూపులలో కాల్వలో పడి మహిళ మృతి చెందిన ఫోటోలు చూసి అక్కడికి వెళ్లి పరిశీలించి వారి అమ్మను గుర్తించామన్నారు. కుమారుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ భాగ్యలక్ష్మిరెడ్డి తెలిపారు.

మూన్నాళ్ల ముచ్చటగా సోమశిల సఫారీ టూర్

● పర్యాటకులకు అందుబాటులోకి రాని ఎకో పార్కు
● వెనక్కి తిరిగి వెళ్లిన సఫారీ వాహనం


సోమశిల ఎకో పార్కు గేటు మూసి ఉంచిన అధికారులు

కొల్లాపూర్, మే 11 (ఆంధ్రజ్యోతి): దట్టమైన అడవులకు ప్రసిద్ధిగాంచిన కొల్లాపూర్ నల్లమల్ల అడవులను పర్యాటకులు సందర్శించేలా అటవీ శాఖ ఆధ్వర్యంలో సోమశిల రహదారిలో నిర్మించిన ఎకో పార్కు సఫారీ టూర్ కేవలం మూన్నాళ్ల ముచ్చటగానే మిగిలింది. అటవీ శాఖ ఆధ్వర్యంలో సోమశిల రహదారిలో భారీ వ్యయంతో ఎకో పార్కుతో పాటు వాచ్ టవర్ నిర్మించారు. వాచ్ టవర్ నుంచి సోమశిల కృష్ణానది అందాలను వీక్షించేలా వసతులు ఉన్నప్పటికీ సఫారీ టూర్ మాత్రం అటవీశాఖ అధికారులు నడపడం లేదు. ఎకో పార్కు తలుపులు ఎప్పుడు మూసి ఉండడంతో ఇతర ప్రాంతాల నుంచి వచ్చే పర్యాటకులు స్థానిక ప్రజలు పార్కు సందర్శించలేకపోతున్నారు. కొన్నిరోజులు మాత్రమే సోమశిల నుంచి ఈ పార్కు వరకు సఫారీ టూర్ నడిపిన అటవీశాఖ నెల రోజులలోపే సఫారీ టూర్ నిలిపివేసి ఆ వాహనాన్ని జిల్లా అటవీశాఖ కార్యాలయానికి తిరిగి పంపించారు. భారీగా నిధులతో పార్కు వాచ్ టవర్ గార్డెన్‌ను ఏర్పాటు చేసిన అటవీ శాఖ దానిని వీక్షించేందుకు మాత్రం అనుమతి ఇవ్వకపోవడంపై పర్యాటకులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

చోరీ చేసిన మహిళకు 14 రోజుల రిమాండ్

రేవల్లి, మే 11 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని నాగపూర్ గ్రామంలో బాలకృష్ణచారి ఇంట్లో చోరీ చేసిన నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రానికి చెందిన నల్లవోతుల బుజ్జమ్మను పోలీసులు పట్టుకున్నారు. ఆమెను ఆదివారం వనపర్తి కోర్టులో హాజరు పరచగా 14 రోజుల రిమాండ్ విధించారు. ఈమె గతంలో కూడా నాగర్‌కర్నూల్, బిజినపల్లిలో దొంగతనాలు చేసిందని, ఆ పోలీస్ స్టేషన్‌లో కూడా కేసులు నమోదు అయ్యాయని ఎస్ఐ రజిత తెలిపారు.

అక్షర వనాన్ని సందర్శించిన బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్

కల్వకుర్తి, మే 11 (ఆంధ్రజ్యోతి):కల్వకుర్తి పట్టణ సమీపంలోని అక్షర వనాన్ని బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్ ఆదివారం ఉదయం సందర్శించారు. అక్షర వనాన్ని బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్ ఆదివారం ఉదయం సందర్శించారు. అక్షర వనాన్ని వచ్చిన గోపీచంద్‌కు నిర్వాహకులు మాధవరెడ్డి, శ్రీపతిరెడ్డిలు స్వాగతం పలికారు. అనంతరం గోపీచంద్ అక్షర వనంలో కొనసాగుతున్న విద్యాబోధన తీరును, విద్యార్థుల పని, క్రీడా నైపుణ్యాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు చదువుతోపాటు స్వతహాగా రాణించడానికి క్రీడలు, పనులు ఎంతోగాను దోహదపడుతాయన్నారు. కార్యక్రమంలో అక్షర వనం సిబ్బంది, విద్యార్థులు ఉన్నారు.


అక్షర వనంలో నిర్వాహకులు, విద్యార్థులతో పుల్లెల గోపీచంద్

తూనికలపై నియంత్రణేది..!

● యథేచ్ఛగా తూకాల్లో తేడాలు
● ధర్మ కాంటా బరువుల్లో వ్యత్యాసం
● నిద్రావస్థలో తూనికల శాఖ

ఖిల్లాఘణపురం, మే 11 (ఆంధ్రజ్యోతి): ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని విక్రయించే ప్రక్రియలో భాగంగా తూకాల్లో భారీగా వ్యత్యాసాలు వెలుగు చూస్తున్నాయి. వినియోగదారులు కొనుగోలు చేసే నిత్యావసర సరకుల తూకాల్లో తేడాలు వస్తున్నాయని తరచుగా తగాదాలు జరుగుతుంటాయి. అధికారులు వీటిపై నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంతో వినియోగదారుల పాలిట శాపంగా మారుతోంది.

ధర్మ కాంటాల వద్ద బరువుల్లో వ్యత్యాసం

వనపర్తి జిల్లా ఖిల్లాఘణపురం మండలంలోని సల్కెలాపూర్ గ్రామానికి చెందిన రైతు ఉషన్న ఈనెల 6వ తేదీన టీఎస్ 31టీ 6515 నెంబరు గల ట్రాక్టర్‌లో తీసుకొచ్చిన 140 (40కిలోల) బస్తాలను మొదట దివ్య నవ్య ధర్మకాంటాలో తూకం వేయగా మొత్తం తూకం 9,810 కిలోలుగా వచ్చింది. అదే ట్రాక్టర్‌ను మహబూబ్‌నగర్ రోడ్‌లో ఉన్న శ్రీనివాస రైస్‌మిల్‌కు తరలించి ధర్మకాంటాలో తూకం వేయగా 9730 కిలోలు వచ్చింది. అనంతరం పక్కనే ఉన్న శ్రీ లక్ష్మీవేంకటేశ్వర రైస్ మిలుకు ట్రాక్టర్ తరలించి తూకం వేయగా 9640 కిలోలు వచ్చింది. మూడు వే బ్రిడ్జి తూకాల్లో వేరు వేరుగా రావడంతో రైతులు మిల్లర్ల వద్ద గొడవకు దిగారు. ఇలా తూకాలలో వ్యత్యాసాల వెనుక ఉన్న మతలబు ఏమిటో వీటిని ఎలా నమ్మాలో రైతులకు అంతు చిక్కడం లేదు. రైతులు తూకం కేంద్రాల కారణంగా భారీగా నష్టం జరుగుతోంది.


ఖిల్లాఘణపురంలోని వే బ్రిడ్జిపై తూకం వేస్తున్న ధాన్యం బస్తాలు (ఫైల్)

ఫిర్యాదులు అందినా స్పందన కరువు

తూకంలో వస్తున్న వ్యత్యాసాలపై నష్టపోతున్న రైతులు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని రైతులు వాపోతున్నారు. ఈ విషయంపై తూనికల కొలతలశాఖ అధికారి సత్యనారాయణను వివరణ కోరగా ధర్మకాంటాల తూకాలు వ్యత్యాసాలు ఉంటే చర్యలు తీసుకుంటామని అన్నారు.

వే బ్రిడ్జి తూకాల్లో వ్యత్యాసం

పండించిన పంటను ట్రాక్టర్లలో తూకం కోసం వే బ్రిడ్జికి వెళితే మూడు మిల్లుల వద్ద మూడు రకాల తూకం బిల్లులు ఇచ్చారు. ఎవరికి వారు తమదే నిజమైన తూకం అంటున్నారు. ఇలాంటి సమస్యను ఎంతో మంది రైతులు ఎదుర్కొంటున్నారు. ఒక ట్రాక్టర్ ధాన్యం విక్రయిస్తే సుమారు పదివేల రూపాయలు నష్టపోతున్నాం. తూనికలు కొలతల అధికారులు తనిఖీలు చేసి వినియోగదారులు, రైతులు నష్టపోకుండా చూడాలి.

- ఉషన్న, రైతు, సల్కెలాపూర్

కనులవిందుగా లక్ష్మీనరసింహుడి కల్యాణోత్సవం

- సిర్సవాడలో మూడు రోజులుగా కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు
- సోమవారం తెల్లవారుజామున జరగనున్న రథోత్సవం

తాడూరు, మే 11 (ఆంధ్రజ్యోతి) : సిర్సవాడలోని లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలోస్వామి వారి జయంతి బ్రహ్మోత్సవాలు గత మూడు రోజులుగా భక్తిశ్రద్ధలో జరుగుతున్నాయి. ఆదివారం తెల్లవారుజామున అభిషేకం, సుప్రభాత సేవ, గణపతి పూజ నిర్వహించిన అనంతరం గ్రామంలోని శివాలయంలో శివునికి అభిషేకం నిర్వహించిన అనంతరం కల్యాణ మండప ప్రాంగణంలో స్వామి వారి కల్యాణోత్సవం ఎలాంటి ఆటంకాలు లేకుండా లోక కల్యాణార్థం హోమం నిర్వహించి అనంతరం శ్రీదేవి భూదేవి సమేత లక్ష్మీ నరసింహస్వామి వారి కల్యాణ మహోత్సవ వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య హరినామస్మరణతో నిర్వహించడం జరిగింది. కల్యాణ అనంతరం స్వామి, అమ్మవార్లకు తలంబ్రాలను పోశారు. కల్యాణ కార్యక్రమంపూర్తైన అనంతరం భక్తులకు అన్నప్రసాదాలను అందజేశారు. అదేవిధంగా సాయంత్రం ఆలయ ప్రాంగణం నుంచి ఉత్సవ విగ్రహాలతో గ్రామం నందు పల్లకిసేవను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కల్యాణోత్సవ వేడుకల్లో బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి పోతుగంటి భరత్‌ప్రసాద్ స్వామి వారి కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. సోమవారం తెల్లవారుజామున స్వామి వారి రథోత్సవ కార్యక్రమం అట్టహాసంగా జరగనుంది. సాయంత్రం ఆలయం చుట్టూ బండ్ల ప్రదక్షిణ నిర్వహించనున్నామని ఉత్సవ కమిటీ నిర్వాహకులు తెలిపారు.


స్వామి వారి కల్యాణోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు

ఘనంగా శివాలయ శిఖర కలశ ప్రతిష్ఠోత్సవం

- హాజరైన హంపి పీఠాధిపతి విద్యారణ్య భారతి స్వామి

కొల్లాపూర్, మే 11 (ఆంధ్రజ్యోతి) : కొల్లాపూర్ పట్టణంలో అన్నపూర్ణ అమరేశ్వరస్వామి శివాలయంలో ఘనంగా రాజగోపుర శిఖర కలశ ప్రతిష్ఠ మహాకుంబాభిషేక మహోత్సవ వేడుకలు వేద పండితుల మంత్రోచ్ఛరణాల మధ్య హంపి పీఠాధిపతి విద్యారణ్య భారతి స్వామి నేతృత్వంలో ఆదివారం ఘనంగా జరిగాయి. ఈనెల 9వ తేదీ నుంచి ప్రారంభమైన ఆలయ రాజగోపుర శిఖర కలశ ప్రతిష్ఠ మహా కుంబాభిషేక కార్యక్రమాలకు భక్తులు భక్తి శ్రద్ధలతో నిష్ఠతో హాజరై పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆదివారం హంపి పీఠాధిపతి కరకమలములచే యంత్రస్థాపన, కలశ స్థాపనలు కుంబాభిషేకం ఖిలా హోమాలు, మహా పూర్ణాహుతి, శాంతి కల్యాణ మహోత్సవం, మహాఅన్నదాన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని దర్శించేందుకు భక్తులు, మహిళలు చిన్నారులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్టు ఫౌండర్ ఛైర్మన్ రాజా ఎస్‌వీకే కేబీ ఆదిత్య లక్ష్మారావు, ఆలయ కార్య నిర్వహణ అధికారి చిలుకూరి రంగారావు, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


కలశ పూజ కార్యక్రమంలో పాల్గొన్న హంపి పీఠాధిపతి

ఎక్కడపడితే అక్కడే

పట్టణంలో పలుచోట్ల పారబోస్తున్న బయో మెడికల్ వ్యర్థాలు

గద్వాల క్రైం, మే 11 (ఆంధ్రజ్యోతి): జోగుళాంబ గద్వాల జిల్లాలో కొన్ని ప్రైవేట్ క్లినిక్‌లు, ల్యాబ్‌లు, ఇతర ఆసుపత్రుల నుంచి వచ్చే రసాయనిక వ్యర్థాలు (బయో మెడికల్ వేస్టేజ్)ని బహిరంగ ప్రదేశాలలో పారవేస్తున్నట్లు తెలుస్తోంది. వీటివల్ల ఆ ప్రాంతమంతా దుర్వాసన వెదజల్లడమే కాకుండా వాటి నుంచి ఇతర అంటువ్యాధులు సోకే అవకాశాలు ఉన్నాయి. బయోమెడికల్ వేస్టేజ్‌లో వివిధ రకాల రోగులకు వినియోగించిన సిరంజులు, సూదులు, కాటన్‌తో పాటు రక్తనమూనాలకు సంబంధించిన వేస్టేజీని సైతం పారవేవడంతో వాటివల్ల అంటువ్యాధులు ఇతరులకు వ్యాప్తి చెందే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.


గద్వాల పట్టణంలో పారబోసిన మెడికల్ వ్యర్థాలు (ఫైల్)

సర్టిఫికెట్ లేకున్నా అనుమతులు జారీ?

జోగుళాంబ గద్వాల జిల్లాలో సుమారుగా 137 ల్యాబ్స్, 50 హాస్పిటల్స్, 17 క్లినిక్‌లు, డెంటల్ హాస్పిటల్‌కు సంబంధించి 19, కంటి ఆసుపత్రులు 4, ఫిజియోథెరపికి సంబంధించి 6 క్లీనిక్‌లు ఉన్నట్లు వైద్యాధికారులు చెబుతున్నారు. ఏ క్లినిక్, ఆసుపత్రి, ల్యాబ్ ఇతర డయాగ్నోస్టిక్, పాలీక్లినిక్ తదితర సెంటర్లుకు తప్పకుండా బయోమెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ (బీయండబ్ల్యూ), రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, ఫైర్‌సేఫ్టీ సర్టిఫికెట్ తప్పకుండా కలిగి ఉండాలి. కానీ గద్వాలలోని కొన్ని వాటికే ఉన్నట్లు తెలుస్తోంది. అలా ఉన్నవాటికి మాత్రమే ప్రత్యేకంగా సేతాన్ష్ కంపెనీ వారు వచ్చి బయోమెడికల్ వేస్టేజీని తీసుకెళ్తారు. చాలా వాటికి అనుమతులు తీసుకోకపోవడంతో ఇలాంటి వారు వేస్టేజ్‌ను ఇలా పారవేయక తప్పడంలేదన్నట్లు తెలుస్తుంది.

జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు ప్రవేట్ ఆసుపత్రులలో గ్రౌండ్‌ఫ్లోర్‌లో డయాగ్నోస్టిక్ ల్యాబ్‌లను ఉపయోగిస్తున్నట్లు తెలుస్తుంది. ఇలా ఉపయోగించాలంటే తప్పనిసరిగా ఫైర్ సేఫ్టీ ఉండాల్సిందే. ఆర్ఎంపీ డాక్టర్లు చికిత్సల తర్వాత ఆ వేస్టేజ్‌ను ఎక్కడ వేస్తారో అధికారులకే తెలియాలి మరి. వాస్తవానికి ఆర్ఎంపీ డాక్టర్లు కేవలం ప్రథమ చికిత్సను మాత్రమే నిర్వహించాల్సి ఉండగా ఏకంగా బ్లడ్‌టెస్టులు, సర్జరీలు సైతం చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.

నర్సింగ్‌హోమ్‌లకు నోటీసులు

జిల్లా కేంద్రంలో ఇటీవలే బయోమెడికల్ వేస్టేజ్ బహిరంగ ప్రదేశంలో పారవేశారని సమాచారం రావడంతో వైద్యసిబ్బందిని పంపించి చర్యలు తీసుకున్నాం. ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి ఇప్పటికే 7 నర్సింగ్ హోమ్‌లకు నోటీసులు జారీ చేశాం. బయోమెడికల్ వేస్ట్‌మేనేజ్మెంట్ రూల్స్‌ను అతిక్రమిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాము.

- డాక్టర్ సిద్దప్ప, డీఎంహెచ్‌వో

వాగు ఎక్కని వంతెనలు



సిర్సవాడ నుంచి మాదారం వెళ్తున్న క్రమంలో వరద ఉధృతి ఎక్కువ రావడంతో నదిలోకి కొట్టుకుపోయిన ఆటో(ఫైల్)

వర్షాకాలం వచ్చిందంటే చాలు వాగు దాటేందుకు అష్టకష్టాలు తప్పడం లేదు. కొన్ని చోట్ల రాకపోకలు నిలిచిపోయి జనజీవనం స్తంభించిపోతున్నది. అత్యవసర పరిస్థితులుంటే వారి బాధలు వర్ణనాతీతం. ఇలాంటి పరిస్థితిలో వేసవిలో వాగులపై వంతెనల నిర్మాణానికి అనుకూల సమయం ఉన్నా అధికారులు కాని, ప్రజాప్రతినిధులు కానీ దాని ఊసెత్తడం లేదు. కొన్నింటికి నిధులు మంజూరైనా నిర్మాణాలు సాగక... మరికొన్నింటికి ప్రతిపాదనలు ఉన్నా ఊసెత్తకపోవడం గమనార్హం. ఇలాంటి తరుణంలో వీటి నిర్మాణాలకు మోక్షం కలుగుతుందా? అన్న అనుమానాలు సర్వత్రా నెలకొన్నాయి. నాగర్‌కర్నూల్ జిల్లా పరిధిలో వాగులపై ఎదుర్కొంటున్న ఇక్కట్లు.. కష్టనష్టాలపై ప్రత్యేక కథనాలు...

- వానాకాలం సమీపిస్తున్న కొద్ది బాధిత గ్రామాల్లో ప్రజల ఆందోళన
- ఎన్నికల నినాదంగా మారిన మన్నెవారిపల్లి బ్రిడ్జి నిర్మాణం
- ఉల్పెర, మొల్గర వంతెన నిర్మాణాలది కూడా అదే పరిస్థితి
- బావాయిపల్లి వాగుపై కలగా మిగిలిన వారధి నిర్మాణం
- సిర్సవాడ బ్రిడ్జి నిర్మాణానికి టెండర్లు ఎప్పుడో?

నాగర్‌కర్నూల్, మే 11 (ఆంధ్రజ్యోతి): వానాకాలం సమీపించే కొద్దీ నది పరివాహక ప్రాంతాల గ్రామాల ప్రజల్లో ఆందోళన అధికమవుతుంది. దుందుభీతో పాటు స్థానిక వాగులు పొంగినప్పుడు రవాణా సౌకర్యానికి అవస్థలు తప్పడం లేదు. సుదీర్ఘకాలంగా వంతెన నిర్మాణంపై జరుగుతున్న జాప్యం పట్ల జనంలో తీవ్ర అసహనం వ్యక్తమవుతుంది. వాగులు ఉప్పొంగినప్పుడు అందులో కొట్టుకుపోయిన వారి కుటుంబాలను పరామర్శించడం తప్ప శాశ్వతంగా ప్రయోజనం చేకూరడం లేదనే అభ్యంతరాలు ప్రజల నుంచి వ్యక్తమవుతున్నాయి. అచ్చంపేట నియోజకవర్గంలోని మన్నెవారిపల్లి, చౌటపల్లి గ్రామాల మధ్య డిండి వాగు పొంగినప్పుడంతా దాని చుట్టుపక్కల ఉన్న 8గ్రామాల ప్రజలకు మూడు నుంచి నాలుగు రోజుల పాటు రాకపోకలు నిలిచిపోతున్నాయి. ఈ వంతెన పూర్తైతే ఈ ప్రాంత ప్రజలకు దేవరకొండకు వెళ్లి రావడానికి 20 నుంచి 30కిలో మీటర్ల దూరభారం తగ్గుతుంది.

● **సిర్సవాడ బ్రిడ్జికి టెండర్లు ఎప్పుడో?**

జిల్లాలో మరో ప్రధానమైన ప్రాంతం సిర్సవాడ. తిమ్మాజిపేట, తాడూరు, కల్వకుర్తి, నాగర్‌కర్నూల్ మండలానికి దాదాపు 20గ్రామాలకు దూరభారాన్ని తగ్గించే సిర్సవాడ బ్రిడ్జి నిర్మాణానికి 20కోట్ల 20లక్షల రూపాయలు మంజూరైన ఇప్పటి వరకు టెండర్లు పూర్తి కాలేదు. సిర్సవాడ వద్ద దుందుభి నది పొంగితే ఈ ప్రాంత ప్రజలు చుట్టూ 50కిలో మీటర్లు తిరిగి తాము అనుకున్న ప్రదేశాలకు చేరుకోవాల్సి వస్తుంది. దుందుభీ వాగు ఉధృతి కారణంగా వానకాలంలో తరచూ ప్రాణనష్టం జరుగుతూ వస్తున్నది.

కలయేనా..?

- పట్టించుకోని అధికారులు
- వాగుకు వరద వచ్చిందంటే గ్రామాలకు రాకపోకలు బంద్

కోడేరు, మే 11 (ఆంధ్రజ్యోతి): నాగర్‌కర్నూల్ జిల్లా కోడేరు మండల కేంద్రంలో వాగులపై వంతెన నిర్మాణం కోసం ప్రజాప్రతినిధులు నిధులు మంజూరు చేసినా పూర్తికావట్లేదు. వంతెనలు అవసరమని తెలిసినా వాగులపై నిర్మాణం చేపట్టడం లేదు. వర్షాకాలంలో వాగులు వంకలు పారుతున్న సందర్భంలో గ్రామాలకు గ్రామాలు రాకపోకలు కట్ కావడమే గాక వ్యవసాయదారులు తమ పొలాలకు వెళ్తూ ప్రమాదాలకు గురై చినిపోయిన సంఘటనలు ఉన్నాయి. వరదలకు ట్రాక్టర్లు బైకులు, మనుషులు కొట్టుకుపోయిన సందర్భాలూ కోకొల్లలు. కోడేరు మండల కేంద్రంలో బావాయిపల్లి వాగుపై వంతెన నిర్మాణం కోసం గత ప్రభుత్వం చేపట్టగా వదిలేశారు. నాగులపల్లి వాగుపై రెండు కోట్ల పది లక్షల రూపాయలు మంజూరు కాగా, గుత్తేదారులు పని ప్రారంభించి పిల్లర్ల వరకు పోసి మధ్యనే వదిలేశారు. కోడేరు పసుపుల మధ్యన వాగుపై వంతెన అవసరమని తెలిసిన అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదు. వాగులు వరదలు వస్తే వాగులు దాటడానికి రాక వరదలకు కొట్టుకుపోయిన సంఘటనలు ఉన్నాయి. ఆ సమయంలో వాగు దాటవద్దని పోలీసుల పహారా చేపడుతూ దారులకు కంప చెట్లు, రాళ్లు అడ్డంగా పెట్టి రాకపోకలను అడ్డుకుంటారు కానీ వ్యవసాయ దారులు, ప్రయాణికులు వెళ్లడానికి రాక తమ వ్యవసాయ పనులకు ఆటంకం కలుగుతుంది. అధికారులు స్పందించి వాగులపై వంతెనల నిర్మాణం పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.



ఖానాపూర్ వాగుపై రైతులు వేసుకున్న తాత్కాలిక దారి వరదలకు కొట్టుకుపోయి ఇబ్బంది పడుతున్న రైతులు (ఫైల్)

ఇంకెన్నాళ్లు..

- దుందుభీ వాగులో 350 మీటర్లు వంతెన - రూ.30 కోట్ల నిధులు మంజూరు

ఉప్పునుంతల, మే 11 (ఆంధ్రజ్యోతి): వానకాలం వచ్చిందంటే వరద ప్రవాహంతో దుందుభీ వాగుపై ఉన్న వంతెన పరవళ్లు తొక్కుతుండటంతో ప్రయాణికుల రాకపోకలు ఇంకా ఎన్నాళ్లు చేయాలని నియోజకవర్గం ప్రజలు ప్రశ్నిస్తున్నారు. నియోజకవర్గంలోని ఉప్పునుంతల, వంగూరు మండలాల సరిహద్దులోని మొల్గర- ఉల్పర వద్ద దుందుభీ వాగులో ఉన్న 350 మీటర్ల వంతెన వానాకాలంలో రోజుల తరబడి నీరు ప్రవహిస్తుంది. దీంతో ఉప్పునుంతల, వంగూర్ మండలాల ప్రజల రాకపోకలకే కాక అచ్చంపేట నుంచి హైదరాబాద్ వెళ్లే ప్రయాణికులకు రాకపోకలకు తీవ్ర అంతరాయం కల్గుతుందని నియోజకవర్గ ప్ర జలు చెప్తున్నారు. వానకాలం వచ్చిం దంటే దుందుబీ వాగులోని వంతెనపై నీళ్ల ప్రవహిస్తుండటంతో హైదరాబాద్ వెళ్లే వాహనదారులు డిండి చింతపల్లి, డిండి హైవేపై వెళ్లవల్సి వస్తుంది. దీంతో సమయంతో పాటు అదనంగా మరో 10 కి.మీ దూరం ప్రయాణం చేయాల్సి వస్తుందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వానకాంలో వంతెన దాటేందుకు వెళ్లి ఎంతో మంది ప్రయాణికులు గాయపడిన సంఘటనలు ఉన్నాయి.

దుందుబీ వాగుపై బ్రిడ్జి నిర్మాణం కోసం ప్రభుత్వం రూ. 30 కోట్ల నిధులు మంజూరు చేసి ఏళ్ల గడస్తున్నా నేటికీ బ్రిడ్జి నిర్మాణం పనులు ప్రారంభం కాకపోవడంతో ఎప్పుడు పనులు చేస్తారని మండల ప్రజలు విమ్మరిస్తున్నారు. దుందుబీ వాగులో పనులు చేయాలంటే వేసవిలో అనుకూలమైన సమయమని, వానాకాలంలో దుందుబీ నీటితో పారుతుంటే పనులు ఎలా చేస్తారని పలువురు ప్రశ్నిస్తున్నారు.

● **త్వరగా బ్రిడ్జి ఏర్పాటు చేయాలి**

త్వరగా బ్రిడ్జి ఏర్పాటు చేయాలి. వానకాలం వచ్చిందంటే దుందుబీ వాగులో నీటి ప్రవాహం ఉంటుంది. వంతెనపై వెళ్లాలంటే వాహనాలు జారీ నీటిలో కొట్టుకపోయి వేల రూపాయలకు రిపేర్లు ఖర్చు అవుతుంది. అదే విదంగా వంతెనపై ప్రయాణికులు కాలినడకతో రాకపోకలు కొనసాగించి ఎంతో మంది ప్రయాణికులు గాయాలైపాలైన సంఘటనలు ఉన్నాయి.



- విష్ణు, ఉప్పరిపల్లి



ఉప్పునుంతలలోని మొల్గర- ఉల్పర వంతెన పై నీటి ప్రవాహం(ఫైల్)

ప్రారంభానికే సరి..

- బ్రిడ్జి నిర్మాణానికి రూ, 30 కోట్లు మంజూరు - ఏడాదిన్నర గడిచినా ముందుకు సాగని పనులు

వంగూరు, మే 11 (ఆంధ్రజ్యోతి): వంగూరు-ఉప్పునుంతల మండలాల మధ్య ప్రవహించే దుందుభీ నదిపై ఉల్పర వద్ద బ్రిడ్జి నిర్మాణం ప్రారంభానికే పరిమితమైంది. బ్రిడ్జి అవసరాన్ని గుర్తించి రెండు సంవత్సరాల కిందట అధికారులు ప్రతిపాదనలు రూపొందించారు. బ్రిడ్జి నిర్మాణానికి సెప్టెంబరు 2023లో ప్రభుత్వం నుంచి రూ, 30 కోట్లు మంజూరయ్యాయి. 2023 సెప్టెంబరులో అప్పటి ఎమ్మెల్యే గువ్వల బాలరాజు వంతెన పనులను ప్రారంబించారు.

నేటికీ ఏడాదిన్నర అవుతున్నా వంతెన నిర్మాణ పనులు ప్రారంభానికి మాత్రమే పరితమయ్యాయి.

ఉల్పర వద్ద..

ఉల్పర వద్ద డిండి వాగుపై బ్రిడ్జి లేదు. డిండి వాగు ప్రవహిస్తున్నప్పుడు రాకపోకలు నిలిచిపోవాల్సిందే. అచ్చంపేట వయా ఉల్పర మీదుగా కల్వకుర్తి మార్గంపై దారులు నిలిచిపోతాయి. ఉల్పర, కోనాపూర్ రంగాపూర్, మిట్టసదగోడు గ్రామాల నుంచి వాగు అవుతల ఉన్న మొల్గర పక్క గ్రామాలకు వెళ్లాలంటే చుట్టూ తిరిగి పోవాల్సిందే, వర్షాకాలంలో ఒక్కోసారి 3 నెలలు రాకపోకలు నిలిచిపోతుంటాయి.

వంతెన నిర్మాణం...

వాగులో పునాదులు తీసేందుకు సర్వే చేశారు. 300 మీటర్ల పొడవు, 7.5 మీటర్ల వెడల్పు 4 మీటర్ల ఎత్తు వంతెన నిర్మించాల్సి ఉంది. 13 పిల్లర్స్ నిర్మించాల్సి ఉంది.పనులు పునాదులు కూడా నోచుకోలేదు.

పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటాం

ఉల్పర వద్ద బ్రిడ్జి నిర్మాణం చేయడానికి రూ.30 కోట్లు మంజూరయ్యాయి. గత సంవత్సరం సెప్టెంబరులో పనులు ప్రారంభించిన మాట వాస్తవమే. టెండర్ కూడా పూర్తయింది. కానీ కాంట్రాక్టర్ అగ్రిమెంట్ చేసుకోలేదు. దీంతో పనులు జరగడం లేదు. తొందరలోనే పనుల వేగవంతానికి చర్యలు తీసుకుంటాం.

- లక్ష్మిపతి, ఆర్అండ్‌బీ ఏఈ



దుందుభీ వాగులో ఇక్కడే నిర్మించాల్సిన వంతెన (ఫైల్)

క్రైం కార్నర్

అదుపు తప్పి కారు బోల్తా

చారకొండ, మే 11 (ఆంధ్రజ్యోతి): కారు అదుపు తప్పి బోల్తా పడిన సంఘటన నాగర్‌కర్నూల్ జిల్లా చారకొండ మండల కేంద్రంలో శనివారం అర్ధరాత్రి చోటు చేసుకొంది. ఎస్ఐ శంషుద్దీన్ తెలిపిన కథనం ప్రకారం... ఉత్తరప్రదేశ్‌కు చెంది ప్రియగుప్తా హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో ఉంటూ ప్రైవేట్ జాబ్ చేసుకుంటున్నాడు. శ్రీశైలం పుణ్యక్షేత్రానికి కుటుంబ సభ్యులతో కలిసి కారులో బయలు దేరాడు. వంగూరు మండలం శ్రీశైలం క్రాసింగ్ వద్ద దారి తప్పి నేరుగా చారకొండ వైపు వచ్చాడు. మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న బైపాస్ రోడ్డుపై పోసిన మట్టికుప్పను ఢీకొని కారు బోల్తా పడింది.

దీంతో కారులోని బెలూన్స్ ఓపెన్ కావడంతో పెద్ద ప్రమాదం తప్పి కారులో ప్రయాణిస్తున్న ఐదుగురు సల్ప గాయాలతో బయట పడ్డారు. కారు ముందు భాగం పూర్తిగా దెబ్బతిన్నది. సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించినట్లు ఎస్ఐ శంషుద్దీన్ పేర్కొన్నారు. ఆయన వెంట హెడ్‌కానిస్టేబుల్ తిరుమల్‌రావు, కానిస్టేబుల్ మహేష్‌గౌడ్ ఉన్నారు.



పూర్తిగా దెబ్బతిన్న కారు ముందు భాగం

జములమ్మ ఆలయంలో చోరీ

వడ్డేపల్లి, మే 11 (ఆంధ్రజ్యోతి): వడ్డేపల్లి మండలం కొంకల గ్రామంలోని జములమ్మ అమ్మవారి ఆలయంలో ఆదివారం తెల్లవారుజామున గుర్తుతెలియని దుండగులు చోరీ చేశారని గ్రామస్థులు తెలిపారు. ముందురోజు శనివారం పూజల అనంతరం అర్చకుడు గుడి మూసి వెళ్లారు. కాగా ఆదివారం ఉదయం అటుగా వెళుతున్న గ్రామస్థులు గుడి తలుపులు తెరిచి ఉండటాన్ని గమనించి ఆలయంలో చోరీ జరిగినట్లు గుర్తించారు. అర్ధరాత్రి దాటాక ఆదివారం వేకువజామున ఆలయంలో అమ్మవారి మూలవిరాట్‌కు ఉన్న నగలు, కిరీటం, వెండి పాదాలను అపహరించారని తెలుసుకున్న గ్రామస్థులు ఈ విషయాన్ని ఆలయ అర్చకుడికి సమాచారం ఇచ్చారు.

హిందూ ధర్మస్థాపనకు కృషి చేయాలి

- ప్రత్యేక పూజలు చేసిన చినజీయర్ స్వామి
- కొండపల్లిలో ఘనంగా విగ్రహాల ప్రతిష్ఠ
- అధిక సంఖ్యలో హాజరైన భక్తులు

గద్వాల/మల్దకల్, మే 11 (ఆంధ్రజ్యోతి): హిందూ ధర్మస్థాపనకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని, దైవారాధన ఉన్నప్పుడే మనుషులలో ఆలోచన పరిపక్వతను పెంచుతుందని త్రిదండి శ్రీమన్నారాయణ చినజీయర్ స్వామి అన్నారు. ఆదివారం జోగుళాంబ గద్వాల జిల్లా కొండపల్లి గ్రామంలో రామలింగేశ్వర స్వామి దేవాలయంలో వినాయక, పార్వతీ పరమేశ్వర, సీతారామాంజనేయ, నవగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ఠ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలకు సందేశం ఇచ్చారు. ఆధ్యాత్మికం అంటే మన జీవన విధానంలో ఇమిడి ఉండేదని, ప్రతీ ఒక్కరు ప్రతి అంశలో దైవత్వాన్ని చూడటం అనేది మన ఆలోచన పరిపక్వతను చాటుతుందని చినజీయర్ స్వామి వివరించారు. సమాజం పట్ల సరైన అవగాహన కలిగి ఉండాలని ప్రజలు తమ పాత్రను బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని ఆయన సూచించారు. అంతకు ముందు చినజీయర్ స్వామికి ఘనంగా ప్రజలు స్వాగతం పలికారు. నేరుగా ఆలయంలోకి చేరిన ఆయన పార్వతీ పరమేశ్వర స్వామికి, సీతారామాంజనేయకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన గంటపాటు ప్రవచనాలను ప్రజలకు వివరించారు.



కొండపల్లిలో ధ్వజస్తంభ ప్రతిష్ఠా కార్యక్రమం

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠలు

కాగా ఆలయంలో గత మూడు రోజుల నుంచి విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆదివారం తెల్లవారుజామున నుంచే వేదపారాయణలు, కుంబారాధనలు, ప్రాణ ప్రతిష్ఠాంగ హోమాలు నిర్వహించి స్వాతి నక్షత్రయుక్త వృషభలగ్న సుముహూర్తంలో పార్వతీ పరమేశ్వరులు, సీతారామాంజనేయ స్వామి, ధ్వజస్తంభ ప్రతిష్ఠ, ప్రాణ ప్రతిష్ఠ హోమాలు నిర్వహించారు. కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. ఆలయంతో పాటు పరిసర ప్రాంతాలు కిక్కిరిసిపోయారు. ఈ సందర్భంగా అన్నదానం నిర్వహించారు. మధ్యాహ్నం గద్వాల కాంగ్రెస్ ఇన్‌చార్జి సరిత, మునిసిపల్ మాజీ చైర్మన్ బీఎస్ కేశవ్‌లు హాజరై ప్రత్యేక పూజలు చేశారు.

అమరవాయిని సందర్శించిన చినజీయర్ స్వామి

మల్దకల్ మండలం అమరవాయి గ్రామంలోని భక్తుడు వెంకటేశ్వర రెడ్డి నివాసంలో త్రిదండి శ్రీమన్నారాయణ చినజీయర్ స్వామికి పాదపూజ నిర్వహించారు. అదే విధంగా ఆదిశిలా క్షేత్రం మల్దకల్ స్వయంభూ లక్ష్మీవెంకటేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు స్వామీజీకి తిమ్మప్ప స్వామి చరిత్ర పుస్తకం అందజేసి ఘనంగా సన్మానించి ఆలయాన్ని సందర్శించాలని కోరారు. అందుకు స్వామీజీ సరమైె సమయంలో దేవాలయానికి వస్తానని తెలిపారు. భక్తులు స్వామీజీని దర్శించుకుని ఆశీస్సులు పొందారు



అమరవాయిలో భక్తుడి నివాసంలో మాట్లాడుతున్న చినజీయర్ స్వామి

షార్ట్ సర్క్యూట్‌తో గుడిసె, పశువుల కొట్టం దగ్ధం

కేటీదొడ్డి, మే 11 (ఆంధ్రజ్యోతి): ప్రమాదవశాత్తు షార్ట్‌సర్క్యూట్‌తో గుడిసె, పశువుల కొట్టం దగ్ధమైన సంఘటన జోగుళాంబ గద్వాల జిల్లా కేటీదొడ్డి మండల కేంద్రంలో చోటుచేసుకుంది. బాధితులు, గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. పొలం దగ్గర బాధితుడు దొంబర వీరన్న కుటుంబంతో నివాసం ఉండటానికి ఏర్పాటు చేసుకున్న గుడిసెతో పాటు పక్కనే 10 బర్రెల కోసం ఏర్పాటు చేసుకున్న షెడ్డు అందులో ఉన్న వస్తువులు ఆదివారం షార్ట్‌సర్క్యూట్‌తో పూర్తిగా కాలిపోయాయన్నారు. బాధితులందరూ పొలం పన్నుల్లో నిమగ్నమై ఉండగా ముందుగా గుడిసెకు నిప్పంటుకోవడంతో గమనించిన బాధితులు వెంటనే వెళ్లి మంటలను అదుపు చేసే ప్రయత్నం చేస్తుండగానే పక్కనే బర్రెల కోసం ఏర్పాటు చేసుకున్న గుడిసెకు కూడా నిప్పంటుకుని మంటలు ఎక్కువ అయ్యాయన్నారు. దీంతో గుడిసె అందులో ఉండే పొలం పనిముట్లు, నిత్యవసర వస్తువులతో పాటు బర్రెల షెడ్డులో ఉన్న గడ్డిని కత్తిరించే యంత్రం, మోటార్, ఇన్‌వర్టర్, ఫ్యాన్‌లు, టీవీ, షెడ్డు చుట్టూ ఉన్న సీసీ కెమెరాలతో పాటు పలు వస్తువులు పూర్తిగా కాలి బూడిదయ్యాయి. షార్ట్ సర్క్యూట్ జరిగిన సమయంలో అక్కడ ఎవ్వరూ లేకపోవడం... బర్రెలు కూడా అన్నీ షెడ్డు బయట ఉండటంతో ప్రమాదం తప్పిందని తెలిపారు. దాదాపుగా రూ.4 లక్షల ఆస్తి నష్టం జరిగిందని, ప్రభుత్వం తమను ఆదుకోవాలని బాధితులు మొరపెట్టుకున్నారు.



పూర్తిగా కాలిపోయిన గుడిసెలోని నిత్యావసర వస్తువులు

జోగుళాంబకు బంగారు హారం

అలంపూర్, మే 11 (ఆంధ్రజ్యోతి): ఐదవ శక్తి పీఠం అలంపూర్ జోగుళాంబదేవి అమ్మవారికి భక్తులు రూ.11లక్షల విలువ చేసే బంగారు హారంను వితరణ చేశారు. కర్నూలుకు చెందిన శివచరణ బ్రహ్మచారి సస్యగ్రూప్ శ్రీనివాస్, కృష్ణమోహన్ దంపతులు ఆదివారం స్వామి, అమ్మవార్లను దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. జోగుళాంబదేవి ఆలయ జూనియర్ అసిస్టెంట్ రాజేష్‌కు 118గ్రాముల బంగారు కాసుల పేరును భక్తులు అందజేశారు.



జోగుళాంబదేవి అమ్మవారి ఆలయ అధికారికి బంగారు హారాన్ని అందజేస్తున్న భక్తులు

మోటారుసైకిల్ చోరీ

ధరూరు, మే 11 (ఆంధ్రజ్యోతి): ధరూరు మండల కేంద్రంలో పాల కేంద్రం ముందు పార్క్ చేసిన బైక్‌ను గుర్తు తెలియని వ్యక్తి శనివారం సాయంత్రం అపహరించినట్లు స్థానికులు తెలిపారు. సదరు వ్యక్తి ఫోన్ మాట్లాడుతున్నట్లు నటిస్తూ చుట్టుపక్కల వారిని గమనిస్తూ చాకచక్యంతో బైక్‌ను చోరీకి పాల్పడ్డాడు. కాగా, బైక్ చోరీ దృశ్యాలు సీసీ కెమెరాల్లో రికార్డు అయ్యాయి. ఈ విషయాన్ని పోలీసులకు సమాచారం అందించగా సీసీ టీవీ ఫుటేజీ ఆధారం కేసు నమోదు చేశారు. అయితే బైక్ యజమాని, చోరీ చేసిన వ్యక్తి ఎవరో పోలీసుల విచారణలో తెలియాల్సి ఉంది. బైక్ నెంబరు, రిజిస్ట్రేషన్ ఆధారంగా పోలీసుల నుంచి పూర్తి సమాచారం అందాల్సి ఉంది.

ఇరు వర్గాలపై కేసు నమోదు

రేవల్లి, మే 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొత్తతండా గ్రామంలో కృష్ణనాయక్, రేఖనాయక్ కుటుంబ సభ్యులు వాళ్ల ఇంటి మధ్య ఉన్న షేర్ సందు స్థలం కోసం చాలాసార్లు గొడవలు పెట్టుకున్నారు. శనివారం రాత్రి అవే పాత కక్షలు మనసులో పెట్టుకొని గొడవ పడ్డారు. ఆదివారం మండల పోలీస్‌స్టేషన్‌లో ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేయగా ఇరు వర్గాలపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రజిత తెలిపారు.

అక్రమ ఇసుక రవాణా ట్రాక్టర్లపై కేసు నమోదు

శ్రీరంగాపురం, మే 11 (ఆంధ్రజ్యోతి): శ్రీరంగాపురం మండల పరిధిలోని నాగరాల గ్రామ శివారులో గల తెల్లవాగు నుంచి ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లపై పక్కా సమాచారంతో వాగులోకి వెళ్లి చూడగా అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్లపై కేసు నమోదు చేశామని ఎస్ఐ రామకృష్ణ ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ రామకృష్ణ మాట్లాడుతూ... పాన్‌గల్ మండలం బుసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన రంగస్వామి, మండల పరిధిలోని నాగరాల గ్రామానికి చెందిన బలరాంల ట్రాక్టర్లపై కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.

ఇంటర్వ్యూ..

ఆర్టీసీని లాభాల బాటలో నడిపించేందుకు కృషి

- ఆర్టీసీ డిపో మేనేజర్ పీఎండీ ప్రసాద్



అచ్చంపేట టౌన్, మే11 (ఆంధ్రజ్యోతి) : అప్పుల ఊబిలో కొట్టుమిట్టాడుతున్న ఆర్టీసీ నేడు లాభాల వైపు నడుస్తోందని ఆర్టీసీ డిపో మేనేజర్ పీఎండీ ప్రసాద్ అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంతో అచ్చంపేట బస్టాండ్ పరిధిలోని విలువైన స్థలాల్లో షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేసేదానిపై దృష్టి సారించి ఇంకా లాభాలు పొందే అవకాశాలను వెతుక్కోవాల్సిన అవసరం ఉందని ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన వెల్లడించారు.

ప్రస్తుతం అచ్చంపేట డిపో లాభాల్లో ఉందా, నష్టాల్లో ఉందా?

మహాలక్ష్మీ ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభమైన నాటినుంచి ఆర్టీసీ లాభాల్లో ఉంది. గతేడాది కంటే ఈ ఏడాది లాభాలతో అచ్చంపేట డిపో కొనసాగుతోంది.

అచ్చంపేట డిపోలో ఎన్ని బస్సులు ఉన్నాయి. ఇంకా ఏమైనా బస్సులు అవసరం అవుతాయా ?

అచ్చంపేట డిపో పరిధిలో 56 ప్రభుత్వ, 28 ప్రైవేటు బస్సులున్నాయి. పూర్తి స్థాయిలో గ్రామాలకు బస్సులు నడపాలంటే 6 పల్లె వెలుగు బస్సులు అవసరం ఉంది. సుదూర ప్రాంతాల వెళ్లేందుకు కూడా 10ఎక్స్‌ప్రెస్ బస్సులు అవసరం అవుతాయి.

అచ్చంపేట బస్టాండ్‌లో ఎమైనా అభివృద్ధి పనులు చేపట్టారా..?

గతంలో అచ్చంపేట బస్టాండ్ పరిసరాలు కొంచెం ఇబ్బందిగా ఉండేవి. ప్రస్తుతం సీసీ రోడ్లు ఏర్పాటు చేయడంతో కొంతమేర అభివృద్ధి పనులు జరిగాయి. ఇంకా బస్టాండ్‌ను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తాం.

ప్రయాణికుల రద్దీ పెరుగుతున్నందున బస్టాండ్ ప్లాట్ ఫారాంలు పెంచుతున్నారా ?

ప్రస్తుతం అలాంటివి ఏమీ లేదు. బస్టాండ్ పరిసరాలలో ఖాళీగా ఉన్న స్థలంలో ఆడిటోరియం నిర్మాణం చేపడితే శుభకార్యం జరుపుకునేందుకు వీలుంటుంది. దాంతో ఆర్టీసీకి మరింత లాభాలు చేకూరుతాయి. అచ్చంపేట డిపో పరిధిలోని కింది బస్టాండ్ స్థాయిని పెంచేందుకు ప్రయత్నాలు చేస్తున్నాం.

న్యూస్ బాక్స్

పాలీసెట్ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

- జిల్లా పాలీసెట్ కన్వీనర్ మదన్‌మోహన్



నాగర్‌కర్నూల్ టౌన్, మే 11 (ఆంధ్రజ్యోతి) : ఈ నెల 13వ తేదీన నిర్వహించనున్న జిల్లా పాలీసెట్-2025 అర్హత పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కన్వీనర్ మదన్‌మోహన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలో 8 కేంద్రాలను ఏర్పాటు చేయగా బిజినేపల్లిలో ఒక కేంద్రం ఏర్పాట్లు చేశామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 9 పరీక్ష కేంద్రాల పరిధిలో 2805 మంది విద్యార్థులు పాలీసెట్ పరీక్ష రాయనున్నారని, అందులో 1354 మంది బాలురు, 1451 మంది బాలికలు ఉన్నారని పేర్కొన్నారు. ప్రతీ సెంటర్‌ను జీపీఎస్‌తో అనుసంధానం చేశామన్నారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు హాల్ టికెట్, హెచ్‌బీ పెన్సిల్, బ్లూ లేదా బ్లాక్ పెన్‌తో పాటు ఎరుజర్ తీసుకురావాలని సూచించారు. విద్యార్థులకు ఏవైనా సందేహాలు ఉంటే జిల్లా పాలీసెట్ కోఆర్డినేటర్ అంజయ్య 9491877502ను సంప్రదించాలని ఆయన సూచించారు.

రహదారి మరమ్మతులు చేపట్టాలి

పెంట్లవెల్లి, మే 11 (ఆంధ్రజ్యోతి) : మంచాలకట్ట, మాధవస్వామి నగర్ గ్రామాలకు వెళ్లే దారిలో దెబ్బతిన్న రోడ్లను మరమ్మతులు చేపట్టాలని సీపీఎం మండల నాయకుడు కురుమయ్య ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గతంలో ప్రాజెక్టుల కోసం పెద్ద పెద్ద ట్రక్కుల ద్వారా ఒండ్రు మట్టి తరలించడంతో రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. మరమ్మతులు చేయకపోవడంతో వాహనదారులకు రాకపోకలకు తీవ్ర ఇబ్బంది ఏర్పడుతున్నాయి. గతంలో ఎన్నోసార్లు ఆర్ఎంబి అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని వారు పేర్కొన్నారు. వర్షాకాలం వస్తే గుంతల్లో నీళ్ళు నిలిచి ద్విచక్ర వాహనదారులు, పాదచారులు నిత్యం ఇబ్బందులకు గురవుతున్నారని వారు పేర్కొన్నారు. అధికారులు చొరవ చూపి రోడ్డు మరమ్మతులు చేపట్టాలని వారన్నారు.

క్రికెట్ శిక్షణకు దరఖాస్తు చేసుకోవాలి

నాగర్‌కర్నూల్ టౌన్, మే 11 (ఆంధ్రజ్యోతి) : హైదరాబాదు క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఏబీసీ మైదానంలో నిర్వహించనున్న ఉచిత క్రికెట్ శిక్షణకు ఈ నెల 13 లోగా దరఖాస్తు చేసుకోవాలని శిబిరం ఇన్‌చార్జీలు మొహమ్మద్ మోసిన్, సతీష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నెల రోజుల పాటు నిర్వహించనున్న ఈ శిక్షణలో క్రికెట్‌లో బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్‌లో మెళకువలు నేర్పించనున్నట్లు పేర్కొన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న క్రీడాకారులతో జిల్లా క్రికెట్ టీంను ఏర్పాటు చేయనున్నామని, ఈ జట్టులో ప్రతిభ కనబరిచిన వారికి రాష్ట్ర స్థాయి ఎంపిక చేయబడుతుందని తెలిపారు. ఆసక్తి కలిగిన క్రికెట్ క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.



భారత జవాన్లకు మద్దతుగా సిందూర్ ర్యాలీ నిర్వహిస్తున్న గ్రామస్థులు



గొరిటలో ర్యాలీ నిర్వహిస్తున్న గ్రామస్థులు

భారత జవాన్లకు మద్దతుగా సిందూర్ ర్యాలీ

తెలకపల్లి, మే 11 (ఆంధ్రజ్యోతి) : ఆర్మీ జవాన్లకు మద్దతుగా ఆదివారం దాసుపల్లి నుంచి తెలకపల్లి పట్టణం వరకు సిందూర్ ర్యాలీ నిర్వహించారు. పాకిస్థాన్‌లో ఉగ్రవాదులను ఏరివేసేందుకు భారత సైనికులు జరుపుతున్న దాడులకు మద్దతుగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో భారత సైన్యం బార్డర్‌లో పాకిస్థాన్‌కు చుక్కలు చూపిస్తున్న భారత సైనికులకు మద్దతుగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆర్మీ గోవర్ధన్‌రెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాజేందర్‌రెడ్డి, బాబుసాగర్, చిన్నారెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మురళీ నాయక్ మృతికి నివాళి

తిమ్మాజిపేట : ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా సరిహద్దుల్లో జరిగిన కాల్పుల్లో మృతి చెందిన ఏపీలోని పెనుగొండ నియోజకవర్గ గోరంట్ల మండలం పల్లితండాకు చెందిన మురళీనాయక్‌కు ఆదివారం తిమ్మాజిపేట మండల పరిధిలోని గొరిట గ్రామంలో మాజీ సైనికుల సంఘం అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించారు. భారత సైన్యం సేవలు అభి నందనీయమని సైనికుల త్యాగం మరువలేమ న్నారు. భారత సైన్యానికి యావత్ దేశం అండగా నిలవాలని కోరారు. ఉపాధ్యక్షుడు పి.చెన్నయ్య, కోశాధికారి ఎం.నోబుల్‌రెడ్డి, సలహాదారు ఎస్.రాంగోపాల్, కే.శాంతయ్య, ఎస్.లక్ష్మారెడ్డి ర్యాలీలో యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వీరజవాన్‌కు ఘన నివాళి

చారకొండ : మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌ రస్తాలో రాష్ట్ర ఉమెన్ రైట్స్ రాష్ట్ర కో- ఆర్డినేటర్, న్యాయ విద్యార్థి పవన్‌కుమార్‌చారి ఆధ్వర్యంలో నాయకులు, గ్రామస్థులు, కార్మికులు పాకిస్థాన్‌తో జరుగుతున్న యుద్ధంలో దేశసేవ కోసం వీరమరణం పొందిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సత్యసాయి జిల్లాకు చెందిన వీరజవాన్ మురళీ నాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి కొవ్వొత్తులతో ఘనంగా నివాళులు అర్పించారు. రెండు నిమిషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో అశోక్‌గౌడ్, వెంకటయ్యగౌడ్, వెంకటయ్య, హరికృష్ణ, సురేష్, కిరణ్, మల్లేష్, రవి పాల్గొన్నారు.



చారకొండ : కొవ్వొత్తులతో వీరజవాన్‌కు నివాళి అర్పిస్తున్న నాయకులు

కనుల పండువగా నరసింహ స్వామి కల్యాణం

- భక్తిశ్రద్ధలతో మహాచండీ హోమం

తిమ్మాజిపేట, మే 11 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని అప్పాజీపల్లి శివారులో నరసన్న గుట్టపై స్వయంభుగా వెలిసిన లక్ష్మీనరసింహస్వామి కల్యాణం ఆదివారం వైభవంగా నిర్వహించారు. లక్ష్మీనరసింహస్వామి జయంతి ద్వితీయ వార్షికోత్సవంలో భాగంగా లక్ష్మీనరసింహస్వామికి అభిషేకాలు, అష్టోత్తర శతనామావళి పఠిస్తూ మహాలక్ష్మి, ఆండాలమ్మ దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అరుణ హోమం, వేద పండితులు కృష్ణమూర్తి శర్మ, గంగాధర శర్మ, హరిశర్మలు జరిపించారు. గోవింద నామస్మరణతో ఆ ప్రాంతమంతా మారుమోగింది. హైదరాబాద్‌కు చెందిన పాపిశెట్టి కళావతమ్మ తన మనువడి డోలారోహణంతో పాటుగా తులాభారం నిర్వహించారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలోని నలు మూలల నుంచి వే లాదిగా తరలివచ్చి న భక్తులు లక్ష్మీన ర సింహస్వామికి ప్ర త్యేక పూజలు నిర్వ హించి తీర్థప్ర సాదాలు తీసుకుని వేదపండితులచే ఆశీర్వాదం పొందారు. ధ్వజస్తంభానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిలుక వివేక్‌రెడ్డి అందజేసిన ఇత్తడిని తొడిగి పూజలు చేశారు. సుదూర ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులకు ఆలయ ధర్మకర్తలు చిలుక సురేందర్‌రెడ్డి, చిలుక రాజేందర్‌రెడ్డి అన్నదానం చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ నర్వ నరసింహారావు, సభ్యులు రామచంద్రారెడ్డి, రాందేవ్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఎల్లారెడ్డి, రామచంద్రయ్య, రమేష్, భక్తులకు అన్ని వసతులు కల్పిస్తూ పర్యవేక్షించారు.



లక్ష్మీనరసింహస్వామి మూల విరాట్



సామూహిక కుంకుమార్చనలో పాల్గొన్న భక్తులు



తిమ్మాజిపేట : చండీ హోమంలో పాల్గొన్న భక్తులు

లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పూజలు

కందనూలు : నాగర్‌కర్నూల్ పట్టణంలో కొల్లాపూర్ క్రాస్ రోడ్డు వద్ద గల శ్రీభక్త లక్ష్మీనరసింహస్వామి వారి దేవాలయంలో ఆదివారం శ్రీలక్ష్మీనరసింహస్వామి జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని అభిషేకం, కుంకుమార్చనలు, విశేష పూజల్లో పాల్గొన్నారు. సామూహిక కుంకుమార్చనలో పాల్గొన్న వారికి గురుమాత కాశంశెట్టి విజయలక్ష్మీస్వామి, వెండి లక్ష్మీదేవి నాణాన్ని బహుమతిగా ఇచ్చారు. భక్తులందరూ భక్తిశ్రద్ధలతో జయంతి వేడుకల్లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారని దేవాలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఓటమి విజయానికి నాంది

ఊర్కొండ, మే 11 (ఆంధ్రజ్యోతి) : ఓటమి విజయానికి నాంది పలుకుతుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్‌నాయక్, మైనారిటీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సమిలు అన్నారు. మండలంలోని ఊర్కొండ పేటలో గత వారం రోజులుగా నిర్వహించిన ఉమ్మడి జిల్లా క్రికెట్ టోర్నమెంటు విజేతలకు ఆదివారం బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని రంగాల్లో పోటీతత్వం పెరిగిందని, అందుకనుగుణంగా ప్రతీ విద్యార్థి, యువతి, యువకులు రాణించే విధంగా కృషి చేయాల్సినటువంటి అవసరం ఎంతైనా ఉందని అన్నారు. పోటీ ప్రపంచంలో ఉన్నత విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని వారు కోరారు. మొదటి బహుమతి విజేత కల్వకుర్తి జట్టుకు జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ముచ్చర్ల జనార్దన్‌రెడ్డి రూ. ముప్పై వేలు, రెండవ బహుమతి ఊర్కొండపేట జట్టుకు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్ రూ.15వేల నగ దును, మాజీ సర్పంచ్ మ్యాకల శ్రీనివాసులు క్రీడాకారులకు షీల్డ్‌లను అందజే శారు. ఈ కార్యక్రమం లో నిర్వాహకులు అంజనేయులు, అశోక్‌రెడ్డి, శ్రీశైలం, సిద్దు, మాజీ సర్పంచ్ కృష్ణగౌడ్, నాయకులు మనోహర్ రెడ్డి, వహీదొద్దీన్, సందీప్, మ ల్లేష్, షబ్బీర్, జహంగీర్, జంగయ్య ఉన్నారు.



ఉమ్మడి జిల్లా క్రికెట్ టోర్నీ విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న నిర్వాహకులు

గెలుపోటములు సమానంగా తీసుకోవాలి

వెల్దండ : ప్రతీ ఒక్కరు క్రీడాస్ఫూర్తిని చాటి గెలుపోటములను సమానంగా తీసుకోవాలని పీఏసీఎస్ డైరెక్టర్ వావిళ్ల సంజీవ్‌కుమార్ అన్నారు. మండల పరిధిలోని రాచూరులో వారం రోజులుగా నిర్వహించిన ఆర్‌పీఎల్ క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ముగిసింది. ముగింపు కార్యక్రమానికి సంజీవ్‌కుమార్ హాజరై స్థానిక నాయకులు గున్నెళ్ల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ రాంచంద్రారెడ్డితో కలిసి విజేతగా నిలిచిన గోకమళ్ల ఫైటర్స్‌కు రూ.30వేల నగదు, రన్నరప్ చేతన స్ట్రైకర్స్‌కు రూ.20వేల నగదు, తృతీయస్థానంలో నిలిచిన శివాజీ వారియర్స్‌కు రూ.15వేల నగదు తోపాటు ట్రోఫీలు అందజేశారు. ఈ సందర్భంగా సంజీవ్‌కుమార్ మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడల్లో రాణించి యువత దేశప్రతిష్టను ఇనుమడింపజేయాలని కోరారు. కార్యక్రమంలో గోకమళ్ల రాజు, రాదాకిషన్, మల్లోజు రాజు, కృష్ణమాచారి, శ్రావన్, ప్రశాంత్, గుత్తివెంకటయ్య, పర్వతాలు, అనిల్, క్రాంతి, బాలకృష్ణ, చంద్రశేఖర్, పాండు తదితరులు ఉన్నారు.

సీఎంఆర్‌ఎఫ్‌తో పేదలకు ఆరోగ్య భద్రత

- కల్వకుర్తి ఎమ్మెల్యే నారాయణరెడ్డి

కల్వకుర్తి, మే 11 (ఆంధ్రజ్యోతి) : సీఎంఆర్ఎఫ్‌తో పేదలకు ఆరోగ్య భద్రత చేకూరుతుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. కార్పొరేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకున్న పేదలు సీఎంఆర్ఎఫ్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో ఆదివారం నియోజకవర్గంలో పలువురికి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గంలో ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేస్తున్నట్లు పేర్కొన్నారు. కల్వకుర్తిలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణాన్ని త్వరలోనే చేపట్టనున్నట్లు తెలిపారు. ఆమనగల్ పట్టణంలో 50పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కార్యక్రమంలో కల్వకుర్తి ఎంపీడీవో ఎస్.వెంకట్రాములు, నాయకులు పాల్గొన్నారు.



సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేస్తున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి

మైసమ్మ తల్లిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే బీరం

పెద్దకొత్తపల్లి, మే 11 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని నాయినోనిపల్లి మైసమ్మ దేవతను కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి ఆదివారం దర్శించుకున్నారు. అమ్మవారి కృపకటాక్షాలు నియోజకవర్గ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని పూజలు చేసినట్లు తెలిపారు. అంతకు ముందు కొల్లాపూర్ మండలం సింగోటం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే బీరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈయన వెంట మాజీ జడ్పీటీసీ సభ్యుడు సింగారం వెంకటయ్య యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కిషన్‌నాయక్, పెద్దకొత్తపల్లి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గణేష్‌రావు, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు బెట్టరి నాగరాజు, యాపట్ల మల్లేష్‌తో పాటు మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నాయినోనిపల్లి మైసమ్మ దేవతను పూజిస్తున్న మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి

భక్తుల పూజలు

మండల పరిధిలోని నాయినోనిపల్లి మైసమ్మ దేవతను భక్తులు దర్శించుకున్నారు. నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్, గద్వాల, వనపర్తి జిల్లాల నుంచి దాదాపు 20వేల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకొని నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తుల నుంచి ఈ ఆదివారం టికెట్ల ద్వారా రూ. 47,640, హుండీ ద్వారా రూ.1,06,389 మొత్తం రూ.1,54,029 ఆదాయం వచ్చినట్లు చైర్మన్ శ్రీనివాస్‌యాదవ్, ఈవో రామేశ్వర్‌శర్మలు తెలిపారు.

సామాజిక సంబంధాల మెరుగునకు క్రీడలు దోహదం

- ప్రారంభమైన ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు

బిజినేపల్లి, మే 11 (ఆంధ్రజ్యోతి) : యువతలో సామాజిక సంబంధాలు మెరుగుపర్చడంలో క్రీడా పోటీలు కీలకపాత్ర వహిస్తాయని బీసీ జన చైతన్య జాతీయ అధ్యక్షుడు అజయ్ కుమార్ యాదవ్, మాజీ మార్కెట్ చైర్మన్ గంగనమోని కిరణ్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడ మైదానంలో ఆదివారం ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను వారు ప్రారంభించి మాట్లాడారు. క్రీడల్లో గెలుపు ఓటములను సమానం తీసుకొని క్రీడాస్ఫూర్తి ప్రదర్శించాలని సూచించారు. అంతకు ముందు ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా పాకిస్థాన్ జరిపిన దాడుల్లో దేశ రక్షణకై వీరమరణం పొందిన జవాన్ మురళీ నాయక్‌ను స్మరించుకుంటూ రెండు నిమిషాలు మౌనం పాటించి ఘన నివాళ్లు అర్పించారు. విజేతలకు నగదు బహుమతులు ఇవ్వనున్నట్లు నిర్వాహకులు నరేందర్‌గౌడ్, అజీమ్, జహంగీర్, అనిల్ గౌడ్ తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ నాయినోళ్ల బాలరాజుగౌడ్, జిల్లా మాజీ విద్యశాఖ అధికారి విజయ్ కుమార్, మత్స్యకార సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు వాకిటి అంజనేయులు, బీఆర్ఎస్ మండల యూత్ ప్రెసిడెంట్ ముడావత్ రామునాయక్, ఇళ్ల శ్రీనివాసులు, గోవిందు నాగరాజు, బొట్క చంద్రశేఖర్, బాలరాజు, సత్యశీలసాగర్, ఊర్కొండ రఘుబాబు, అనమోని శ్రీశైలం, సత్యం ఉన్నారు.



మాట్లాడుతున్న మాజీ మార్కెట్ చైర్మన్ గంగనమోని కిరణ్

ఘనంగా ముగిసిన వీబీఎస్ సంబరాలు

కందనూలు, మే 11 (ఆంధ్రజ్యోతి) : జిల్లా కేంద్రంలోని ఎంబీచర్చిలో వెకేషనల్ బైబిల్ స్కూల్ ముగింపు వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. అంతకు ముందు ఎంబీ బోర్డ్ ఆఫ్ క్రిస్టియన్ ఎడ్యుకేషన్ వారి ఆధ్వర్యంలో వీబీఎస్ ఉపాధ్యాయులకు ట్రైనింగ్ క్యాంపును నిర్వహించారు. ఈ ట్రైనింగ్ క్యాంపులో రెవరెండ్ ప్రభుకిరణ్ పాల్గొని వీబీఎస్ ఉపాధ్యాయులకు శిక్షణనిచ్చారు. ఈ ట్రైనింగ్ కార్యక్రమానికి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల శ్రేయస్సు కోరి వారు దేవుని సన్నిధానంలో నిలవడానికి వీబీఎస్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. శుక్ర, శనివారాల్లో చర్చి ఆవరణలో విద్యార్థులు నిర్వహించిన బైబిల్ క్విజ్, ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. ఈ ఏడు రోజులు వీబీఎస్‌కు సుమారు 150మంది విద్యార్థులు హాజరయ్యారు.



వీబీఎస్ ముగింపులో పాల్గొన్న విద్యార్థులు

యువతి అదృశ్యం : కేసు నమోదు

నాగర్‌కర్నూల్ క్రైం, మే 11 (ఆంధ్రజ్యోతి) : నాగర్‌కర్నూల్ మండలంలోని ఓ గ్రామానికి చెందిన యువతి (19) అదృశ్యమైనట్లు ఎస్ఐ గోవర్ధన్ ఆదివారం తెలిపారు. వివరాల ప్రకారం... సదరు గ్రామానికి చెందిన యువతి హైదరాబాద్‌లోని అమీర్‌పేటలో గల రాజ హాస్పిటల్‌లో నర్సింగ్ చేస్తున్నది. ఇటీవల ఇంటికి రావడంతో తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు పెళ్లి చేసేందుకు ఏర్పాట్లు చేస్తుండగా పెళ్లికి నిరాకరించింది. దీంతో శనివారం ఎవరికీ చెప్పకుండా ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. ఈ సంఘటనపై చుట్టుపక్కల బంధువుల వద్ద వెతికినా ఆచూకీ లభించకపోవడంతో యువతి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు పోలీస్ స్టేషన్‌లో తెలపాలన్నారు.

కరెంటు బిల్లులు విడుదల చేయాలి

- రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోపి రజక

నాగర్‌కర్నూల్ టౌన్, మే 11 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రజక వృత్తిదారులకు పెండింగ్‌లో ఉన్న ఉచిత కరెంటు బిల్లులను వెంటనే విడుదల చేయాలని రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోపి రజక డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని రజక సంఘం జిల్లా ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రజక వృత్తిదారులకు ఎలాంటి షరతులు లేకుండా రూ.2 లక్షలు ఇచ్చి వృత్తిని ప్రోత్సహించడంతో పాటు నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో రజక సంఘం జిల్లా అధ్యక్షుడు గోవిందు బాలస్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ అంజనేయులు, ఉపాధ్యక్షుడు బాలకృష్ణ, కార్యదర్శి సురేష్, సంయుక్త కార్యదర్శి రాములు, సైదులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోపి రజక

నిధులు రాక.. పనులు చేయక...

- ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాలు అస్తవ్యస్తం
- పూడిన డ్రైనేజీలు,
- ఆందోళనలో పంచాయతీ కార్యదర్శులు

తిమ్మాజిపేట, మే 11 (ఆంధ్రజ్యోతి) : గ్రామాల్లో సర్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో ప్రత్యేక అధికారులను నియమించగా, వారి పాలనలోనూ పల్లెలు అస్తవ్యస్తంగా మారాయి. ప్రత్యేక అధికారులు పంచాయతీలపై దృష్టి పెట్టే పరిస్థితి లేనందున డ్రైనేజీలు పూడుకుపోయి రోడ్లపైనే చెత్తాచెదారం పేరుకుపోయి గ్రామాలన్నీ దుర్గంధభరితంగా మారుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. 14 నెలలుగా సర్పంచ్‌లు లేకపోవడం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు రాకపోవడంతో ఏమి చేయాలో తెలియక దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారు. గ్రామ పంచాయతీలలో ఇంటి పన్నుల వసూలు ఇతర రూపాల్లో కొంత ఆదాయం వస్తుండడంతో వీధి దీపాలు వేయించడం, అక్కడకక్కడా పారిశుధ్య నిర్వహణ వంటి పనులు చేపడుతున్నారు. గ్రామాల్లో సర్పంచ్‌లు లేకపోవడం, ప్రత్యేక అధికారుల పర్యవేక్షణ కొరవడడంతో పూర్తి బాధ్యత పంచాయతీ కార్యదర్శులపై పడుతున్నది. గ్రామాల్లో పంచాయతీ కార్మికులకు నాలుగు నెలలుగా జీతాలు రాకపోవడంతో లబోదిబోమంటున్నారు. సరిపోను ఆదాయం లేకపోవడంతో తాగునీరు లీకేజీ మరమ్మతులకు, మోటార్లు పాడైతే మరమ్మతులు చేయించడం బ్లీచింగ్ పౌడర్ చల్లడం వంటి పనులు చేయడం కష్టంగా ఉందని పంచాయతీ కార్యదర్శులు అంటున్నారు.



మిషన్ భగీరథ పైపు నుంచి లీకేజీతో పారుతున్న నీరు

జీతాలు చెల్లించాలి



రోజు ఊడ్చి, గ్రామాల్లో పరిశుభ్రత చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్న పంచాయతీ కార్మికులమైన తమకు సకాలంలో జీతాలు అందించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నది. మా జీవితాలు దుర్భరంగా మారాయి. నా భార్య వ్యవసాయ పనులకు వెళ్తూ కూలీ పనులు చేస్తూ తెచ్చే డబ్బులతో మా జీవితం గడుస్తోంది. ప్రభుత్వం జీతాలు చెల్లించాలి.

- రాములు

వీధి దీపాలు సరిగా వెలగడం లేదు



గ్రామాల్లో సక్రమంగా వీధి దీపాలు వెలగడం లేదు. పట్టించుకునే వారు లేరు. బోర్ల మోటార్లు చెడిపోతున్నా పట్టించుకోవడం లేదు. ప్రత్యేక అధికారులు ఎక్కడ ఉంటారో, వారు ఎవరో మాకు తెలియదు. గ్రామాల్లో సమస్యలు తిష్టవేశాయి. పర్యవేక్షణ కరువై, ప్రజాపాలన అస్తవ్యస్తంగా మారింది. అధికారులు గ్రామాల్లో పర్యటించి సమస్యలు పరిష్కరించాలి.

- నిరంజన్‌పాషా